TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాశ్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 19 శుక్రవారం, ఫిబ్రవరి 13, 2026, పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# మామునూరు విమానాశ్రయం పనులు ప్రారంభించండి

- దిల్లీలో రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపనకు హాజరు కావాలని వినతి
- అనంతరం రామ్మోహన్ నాయుడు, అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం



**న్యూ ఢిల్లీ :** ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి చివరి వారంలో నిర్వహించే గాంధీ సరోవర్? ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని కేంద్రమంత్రిని విన్నవించారు. ఈసా, మూసీ నదుల సంగమ స్థలంలో కార్యక్రమం చేపడుతున్నట్లు రక్షణ మంత్రికి వివరించారు. 1948 ఫిబ్రవరిలో మహాత్ముని చితాభస్మాన్ని ఈసా, మూసీ సంగమంలో నిమజ్జనం చేశారని కేంద్ర మంత్రికి తెలియజేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు, బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయి విద్యా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ చిహ్నంగా నిలపనున్నట్లు కేంద్రమంత్రికి తెలియజేశారు. రాజ్‌నాథ్‌సింగ్‌తో భేటీ గురించి ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా పంచుకున్నారు.'ఫిబ్రవరి చివరి వారంలో ఈసా, మూసీ నదుల సంగమ ప్రాంతంలో తలపెట్టిన గాంధీ సరోవర్ ప్రాజెక్టు' శంకుస్థాపన కార్యక్రమానికి వారిని ఆహ్వానించాను. అలాగే ఆ ప్రాంతానికి ఉన్న చారిత్రక నేపథ్యాన్ని గౌరవ కేంద్రమంత్రికి వివరించాను. 1948 ఫిబ్రవరిలో మహాత్ముని చితాభస్మాన్ని ఈసీ, మూసీ సంగమ స్థలిలో కలిపిన విషయాన్ని గుర్తు చేశాను. ప్రజా ప్రభుత్వం తలపెట్టిన మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా "గాంధీ సరోవర్" ప్రాజెక్టు చేపడుతున్నాం, శంకుస్థాపనకు రావాల్సిందిగా ఆహ్వానిం చాను.' అని ఎక్స్‌లో రాసుకొ చ్చారు. రామ్మోహన్ నాయుడు తో సీఎం భేటీ : దిల్లీ పర్యటనలో భాగంగా మధ్యాహ్నం 12.30 గంటలకు పౌరవిమాన యాన మంత్రి రామ్మోహన్ నాయుడుతో సీఎం భేటీ అయ్యారు. కేంద్ర మంత్రికి రేవంత్ రెడ్డి మామునూరు విమానాశ్రయానికి భూసేకరణ పూర్తయినట్లు తెలిపారు. ఈ మేరకు దానికి సంబంధించి అవసరమైన పనులు చేపట్టాలని సీఎం విన్నవించారు. కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్‌కు పాల్వంచలో స్థలం గుర్తించినట్లు పేర్కొన్నారు. రామ్మోహన్? నాయుడుకు ఎయిర్‌పోర్టు స్థలానికి ఓఎల్ఎస్ సర్వే, ఫీజుబిలిటీ స్టడీ నిర్వహించాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. అంతేకాకు ండా అంతర్గామ్ విమానాశ్రయానికి అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. ఆదిలాబాద్ విమానాశ్ర యానికి అదనంగా 249.82 ఎకరాలు ఇచ్చేందుకు సిద్ధమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. భేటీ ముగిసిన అనంతరం రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం సమావేశం అయ్యారు. బుధవారం రాత్రి ఖర్గేతో భేటీ : దిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి బుధవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశం అయ్యారు. అయనతో ఇటీవల జరిగిన దావోస్ పర్యటన, హార్వర్డ్?లో జరిగిన శిక్షణ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన విషయాలను వివరిం చారు. ముఖ్యమ ంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ కొందరు కేంద్రమ ంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తారని అధికార వర్గాలు తెలిపాయి. అలాగే పార్లమె ంటుకు వెళ్లి ఎంపీలను కలిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించాయి.

# కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి కేసు నమోదు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 12:** టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ నేత జగ్గారెడ్డిపై సంగారెడ్డి పోలీసులు కేసు నమోదు చేశారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధులకు ఆటంకం కలిగించారంటూ ఆయనపై కేసు నమోదు చేశారు పోలీసులు. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నారు. జగ్గారెడ్డిపై సంగారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో బీఎన్ఎస్ 223, 351, 352, 132, 329 సెక్షన్ల కింద కేసు నమోదు అయ్యింది.జగ్గారెడ్డి వివరణ. (బుధవారం) సంగారెడ్డి పోలింగ్ బూత్ వద్ద జరిగిన సంఘటనపై ప్రెస్‌నోట్‌లో వివరణ ఇచ్చారు జగ్గారెడ్డి. నిన్న సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ బూత్ వద్ద కాంగ్రెస్ నాయకుడు అడ్డూ అనే వ్యక్తిని సీఐ గల్లా పట్టుకొని ఈడ్చుకొచ్చి కొట్టారని తెలిపారు. తన పార్టీ నాయకుడిని రక్షించుకోవడానికి బూత్‌కు వెళ్లి సీఐని తిట్టాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థికి మద్దతుగా సీఐ... తమ పార్టీ నాయకుడిని అవమానించారని తెలిపారు. కావాలని లా అండ్ ఆర్డర్ దెబ్బతినేట్లు చేసిన సీఐని తిట్టడం జరిగిందని జగ్గారెడ్డి వివరించారు.ఈ విషయంపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చని.. కానీ పది మంది మధ్యలో తమ పార్టీ నాయకుడికి సీఐ చేసిన అవమానం పోగొట్టడానికి బూత్ దగ్గరకు వెళ్లాల్సి వచ్చిందని జగ్గారెడ్డి తెలిపారు. ఎన్నికల నిబంధనలను సీఐ లేదా తాను ఉల్లంఘించినా.. అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. అందరూ దానిని స్వాగతించాలని అన్నారు. న్యాయస్థానంలో ఎవరి తప్పు, ఎవరి ఒప్పు తేలుతుందని పేర్కొన్నారు. ఈ సంఘటనను నిన్న సాయంత్రం 5 గంటలకే వదిలేశానని చెప్పారు.మరోవైపు, నిన్న సంగారెడ్డిలో జరిగిన సంఘటనను కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో.. జగ్గారెడ్డి అధికారులపై దాడి చేస్తున్నారంటూ పదే పదే ప్రచారం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. 'గతంలో కేటీఆర్ ఒక పోలీసు అధికారిని బూత్ పదంతో తిట్టారు. హరీశ్ రావు పోలీసులను తన్ని, తిట్టి, తెలంగాణ పోలీసులను 'ఆంధ్రోళ్లకు పుట్టారా' అంటూ నీచంగా మాట్లాడారు' అని గుర్తు చేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ముందుగా కేటీఆర్, హరీశ్ రావు తిట్టిన విషయాలకు సమాధానం చెప్పి, ఆ తర్వాత తన గురించి మాట్లాడితే బాగుంటుందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హితవుపలికారు.

# గ్రేటర్ ఎన్నికలపై కేటీఆర్ ఫోకస్



**హైదరాబాద్ :** గురువారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో శేరిలింగంపల్లి యువనాయకుడు జయ్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేశారు. వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీని వీడినా, కార్యకర్తలు మాత్రం చెక్కుచెదరకుండా కేసీఆర్ నాయకత్వంలోనే ఉన్నారని కేటీఆర్ ప్రశంసించారు. "మొత్తం హైదరాబాద్‌లోనే శేరిలింగం పల్లి నియోజకవర్గం పార్టీకి నంబర్ వన్ కోటగా నిలిచిందని.. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు వెళ్లినా, బంగారం వంటి కొత్త నాయకులు వందల సంఖ్యలో పార్టీలో చేరుతున్నారన్నారు. శేరిలింగంపల్లిలోని 24 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేసే సత్తా మనకుంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ అబద్ధాలు.. బీజేపీ శూన్యంరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అరిచేతుల వైకుంఠం చూపి అధికారం దక్కించు కుందని కేటీఆర్ విమర్శించారు. మరోవైపు బీజేపీ 12 ఏళ్లుగా తెలంగా ణకు 12 పైసల పని కూడా చేయలేదని, అది 'పూజకు పనికిరాని పువ్వు' అని ఎద్దేవా చేశారు. "వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి" అన్న నానుడిని గుర్తు చేస్తూ, తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని ఆయన పేర్కొన్నారు.నగరంలో కుప్పకూలిన శాంతి భద్రతలు కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతింటోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.పట్టపగలే సుల్తాన్ బజార్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో దోపిడీలు, చందానగర్‌లో జ్యువెలరీ షాపులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో వ్యాపారాలు, వాణిజ్య సంస్థలు కుదేలయ్యాయని, కొత్త కొలువులు రాకపోగా ఉన్నవి పోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.ఎన్నికల కోసం డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు. "ఎమ్మెల్యే లేడని భయపడకండి, మీకు అండగా నేను, తలసాని శ్రీనివాస్ యాదవ్, కృష్ణారావు ఉంటాం. ఏ అవసరమొచ్చినా మేము అందుబాటులో ఉంటాం" అని హామీ ఇచ్చారు. తప్పుడు ఓటు వేస్తే ఐదేళ్ల పాటు శిక్ష అనుభవించాల్సి వస్తుందని, ఓటు వేసే ముందు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ముఖ్యంగా మహిళా లోకానికి కేటీఆర్ విన్నవించారు. చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని, విజయ్ కుమార్ రెడ్డి వంటి యువకులు పార్టీకి ఆస్తి అని ఆయన పేర్కొన్నారు.

## మాజీ మంత్రి అంబటి రాంబాబుకు మరో బిగ్‌షాక్. ఆ కేసులో 14 రోజుల రిమాండ్!

**అమరావతి:** మాజీ మంత్రి,నేత అంబటి రాంబాబుకు సిటీ సివిల్ కోర్ట్ బిగ్‌షాక్ ఇచ్చింది. 2023లో సంక్రాంతి సంబరాల్లో లక్కీడ్రా పేరుతో అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు రావడ ంతో ఆయనపై నమోదైన కేసులో అంబటి రాంబాబుకు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో బెయి ల్‌పై విడుదలవుతా రనుకున్న అంబటి రాంబాబు కోర్టు నుంచి మళ్లీ రాజమండ్రి జైలుకే వెళ్లాల్సి వచ్చింది. కోర్టు తీర్పులో ఈ నెల 26 వరకు ఆయన రిమాండ్‌లో ఉండ నున్నారు.అయితే సీఎం చంద్రబాబును దూషించిన కేసులో, పట్టాభిపు రం పోలీసు లపై దౌర్జన్యం చేసిన కేసులో ఇప్పటికే అంబటి రాంబాబుకు బెయిల్ వచ్చింది. దీంతో ఆ బెయిల్ పత్రాలను తీసుకుని లా యర్లు రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లారు. ఇంతలో 2023లో సంక్రా ంతి సందర్భంగా గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలో సంబరాల పేరుతో లక్కీ డ్రా నిర్వహించి అక్రమాలకు పాల్పడ్డారని జనసేన నేతలు చేసిన ఫిర్యాదుతో గతంలో అంబటి రాంబాబుపై కేసు నమోదు చేసిన పోలీసులు.

## 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు

# రక్షణ శాఖ పచ్చజెండా



**న్యూ ఢిల్లీ :** త్రివిధ దళాల సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. 3.60 లక్షల కోట్ల రూపాయల విలువైన ఆయుధాల కొనుగోలుకు కేంద్రం పచ్చజెండా ఊపింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో సమావేశమైన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సంబంధిత ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. డీఏసీ ఆమోదించిన ప్రతిపాదనల్లో 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. వీటిలో చాలా విమానాలను 'మేక్ ఇన్ ఇండియా' కింద భారత్‌లోనే తయారు చేయనున్నారు. అదే విధంగా, సుదూర లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించే 'కాంబ్యాట్ క్షిపణుల' కొనుగోలుకు అనుమతి లభించింది. నిఘా, టెలికమ్యూనికేషన్, రిమోట్ సెన్సింగ్ అవసరాల కోసం ఉపయోగించే ఎయిర్‌షిప్ ఆధారిత హై ఆల్టిట్యూడ్ సూడో శాటిలైట్లకు డీఏసీ ఆమోదం తెలిపింది. యాంటీ ట్యాంక్ మైన్స్, పీ-8ఐ విమానాలు, మెరైన్ గ్యాస్ టర్బైన్ జనరేటర్లు వంటి కీలక యుద్ధ పరికరాల కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. 'ఆత్మనిర్భర్ భారత్'కు ఇది మరింత ఊతమిస్తుందని రక్షణశాఖ తెలిపింది.

# నా పక్కన పైరవీకారులు లేరు ఉద్యమకారులే ఉన్నారు



**హైదరాబాద్, ఫిబ్రవరి 12:** రాజకీయ పార్టీని తాను కచ్చితంగా స్థాపిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ పేరుతోనే పార్టీ ఉంటుందని పేర్కొన్నారు. జాగృతి రాజకీయ శక్తిగా మారుతుందని తెలిపారు. స్వీయ అస్థిత్వం, ఉద్యమ ఆకాంక్షలు, తెలంగాణ వాదాన్ని నిలబెట్టుకోవడం కోసమే రాజకీయ పార్టీని స్థాపిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ పార్టీ ఫక్తు రాజకీయ పార్టీగా ఉండదని కుండబ ద్దలు కొట్టారు. రాజకీయ పార్టీ స్థాపిస్తానంటే.. తనపై దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కవిత.తన పక్కన పైరవీకారులు లేరని.. ఎప్పుడూ ఉద్యమకారులే ఉన్నారని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు కవిత. గురువారం నాడు బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణమండపంలో జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ జరిగింది. ఈ సభలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ఉద్యమకారులను పట్టించుకోలేదు కాబట్టే ఆ పెద్ద మనిషి అధికారం కోల్పోయారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని పరోక్షంగా విమర్శించారు.గత పాలకులు అహంకారం ఎక్కువై ఓడిపోయారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై విమర్శలు సంధించారు. కేసీఆర్ హయాంలో అసెంబ్లీ ముందు ఉద్యమకారుడు ఆత్మాహుతి చేసుకుని చనిపోయాడన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని సైతం ఉద్యమకారులు బంగ్లా నుంచి బయటకు గుంజుతారని జోస్యం చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత 63 సీట్లతో అధికారం ఇస్తే.. అన్ని పార్టీలను విలీనం చేసుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీపై ఆమె నిప్పులు చెరిగారు. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో ప్రజాస్వామ్య విలువలు కాలరాయబడ్డాయన్నారు.ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్ ఎత్తేశారని.. సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే అరెస్టులు చేశారంటూ కవిత ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో ఎవర్ని గెలిపించినా.

# సౌత్ బ్లాక్‌కు గుడ్‌బై

## ఇక సేవాతీర్థ్ నుంచి పీఎంవో విధులు



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలోని బ్రిటీష్ కాలం నాటి ఆఫీసు బిల్డింగ్‌లు ఉన్న నార్త్, సౌత్ బ్లాకులను శుక్రవారం పూర్తిగా ఖాళీ చేయనున్నారు. ప్రధానమంత్రి కార్యాలయం కూడా కొత్తగా నిర్మించిన సేవా తీర్థ్ కాంప్లెక్స్‌కు మారనున్నది. అయితే ఆఫీసును మార్చడానికి ముందు .. శుక్రవారం ప్రధాని మోదీ( చివరిసారి క్యాబినెట్ భేటీ ఏర్పాటు చేయనున్నారు. రేపు సాయంత్రం 4 గంటలకు పాత ఆఫీసులో ఆ భేటీ ఉండనున్నది. లుటెన్స్ ఢిల్లీలోని రైసినా హిల్స్‌లో ఉన్న సౌత్ బ్లాకులో చివరిసారి కేంద్ర క్యాబినెట్ భేటీ జరగనున్నది.నార్త్ బ్లాక్ నుంచి కేంద్ర హోంశాఖ కార్యాలయాన్ని పూర్తిగా షిఫ్ట్ చేశారు. కామన్ సెంట్రల్ సెక్రటేరియేట్‌లోని 347 రూమ్ కాంప్లెక్స్‌కు హోంశాఖను తరలించారు. ఒక్క పీఎంవో మినహా ఆ కాంప్లెక్స్‌లో అన్ని ప్రభుత్వ మంత్రులు, శాఖల ఆఫీసులు ఉన్నాయి. సెంట్రల్ ఢిల్లీలోని ప్రత్యేక కాంప్లెక్స్‌లో పీఎంవోను నిర్మించారు. పీఎంవోను ఇక నుంచి సేవాతీర్థ్ అని పిలవనున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి 13వ తేదీన జరిగే కార్యక్రమంలో ప్రధాని మోదీ సేవాతీర్థ్, కర్తవ్యభవన్-1,2లను ఆవిష్కరిస్తారని ప్రభుత్వం ఇవాళ ఓ ప్రకటన రిలీజ్ చేసింది.కొత్త ఆఫీసు బిల్డింగ్‌ను ప్రారంభించడంతో.. భారతీయ అధికార పరిపాలనా విభాగంలో కొత్త మైలురాయి చేరుకున్నట్లు అవుతుంది. ఆధునిక, పటిష్టమైన, సౌకర్యవంతమైన పరిపాలనా వ్యవస్థను అందిచే ఉద్దేశంతో కొత్త బిల్డింగ్‌లను నిర్మించినట్లు అధికారులు పేర్కొన్నారు. గతంలో దూరం దూరంగా ఉన్న వివిధ శాఖల ఆఫీసులను ఇప్పుడు ఒకే దగ్గరికి తీసుకువచ్చారు. పరిపాలనను మరింత సులభం చేయాలన్న ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.తీర్థ్‌లో ప్రధానమంత్రి కార్యాలయం, నేషనల్ సెక్యూర్టీ కౌన్సిల్ సెక్రటేరియేట్, క్యాబినెట్ సెక్రటేరియేట్ ఉంటాయి. అయితే గతంలో ఇవన్నీ వేర్వేరు ప్రాంతాలను నుంచి ఆపరేట్ అయ్యేవి.

# లోకేష్ కొత్త ప్రయోధం

## రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా 'డిన్నర్ మీటింగ్స్



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాజకీయ వర్గాల్లో ఒక సరికొత్త సంప్రదాయానికి తెరలేపారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, వారి కుటుంబ సభ్యులతో కలిసి 'ఆత్మీయ విందు' కార్యక్రమాలు నిర్వహిం చాలని ఆయన నిర్ణయించారు. ప్రజాప్రతిని ధులతో వ్యక్తిగత సంబంధాలను బలోపేతం చేసుకోవడంతో పాటు, నియోజకవర్గాల అభివృద్ధిపై నేరుగా చర్చించేందుకు ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఈ విందు సమావేశాలను లోకేష్ ప్రారంభించారు.కుటుంబ సభ్యులతో కలిసి డిన్నర్.. అసలు ప్లాన్ ఇదే!సాధారణంగా రాజకీయ సమావేశాలు చాలా వాడి వేడిగా సాగుతుంటాయి. అయితే, లోకేష్ రూపొందించిన ఈ కొత్త విధానం ప్రకారం.. ప్రతిరోజూ సాయంత్రం ఒక పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని సుమారు ఏడుగురు ఎమ్మెల్యేలు లేదా ఎమ్మెల్సీలు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఈ విందులో పాల్గొంటారు. రాజకీయ ఒత్తిళ్ల మధ్య ఉండే ప్రజాప్రతినిధుల యోగక్షేమాలు తెలుసుకోవడం ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశం. విందు సమయంలో నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న పనుల గురించి ప్రజల నుండి వస్తున్న విన్నపాలు, అభివృద్ధి అవసరాలపై లోకేష్ నేరుగా తెలుసుకొని దిశానిర్దేశం చేయనున్నారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా ఇవాళ చిత్తూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో మంత్రి లోకేష్ ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేల జీవిత భాగస్వాములు, పిల్లలను కూడా ఆహ్వానించడం విశేషం.

# ఉమ్మడి ఆదిలాబాద్‌లి మంచిర్యాల్ జిల్లాలో జయంతి ప్రారంభోత్సవాలకు ముఖ్య అథితిగా హాజరైన లంబాడీల (బంజారా) ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ కుమార్ జాదవ్







**మంచిర్యాల జిల్లా :** ఉమ్మడి ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లా, మందమర్రి మండలం పులిమడుగులో శ్రీ సేవాలాల్ మహరాజ్ మంధిరంలో ముందస్తూ జయంతి ప్రారంభోత్సవాల సందర్భంగా ఎంతో భక్తి భావంతో "భోగ్ బండారో" నిర్వహించిన కార్యక్రమంలో పాల్గోన్న లంబాడిల ఐక్యవేదిక రాష్ట్ర అద్యక్షులు డా.జాదవ్.ఈ సందర్భంగా జయంతి ప్రారంభోత్సవాలను ఉద్దేశించి డాక్టర్.జాదవ్ మాట్లాడుతూ ప్రతి గోర్ బంజారా బిడ్డ వారం రోజుల ముందు నుండే మద్యం,మాంసం,పోగకి దూరంగా ఉంటు నియమనిష్టలతో, పరిత్రతను పాటిస్తూ భక్తిశ్రద్ధలతో 15 పిబ్రవరి వరకు సేవాలాల్ నామస్మరణతో వారం రోజుల పాటు భోగ్ బండారో కార్యక్రమాలు నిర్వహిస్తూ బంజారా జాతి పవిత్రతను చాటిచేప్పాలన్నారు. డా.రాజ్ కుమార్ జాదవ్‌లి మాట్లాడుతూ. శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతిని కాస్వల్ లీవ్ కాకుండా "సేలవు దినంగా" ప్రకటించాలి. జయంతి నిర్వహణకు రూ.100 కోట్లు కేటాయించి, జయంతికి ముందస్తుగా నిధులను విడుదల చేయాలి. ఎవరి జోక్యం లేకుండా, రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా నేరుగా నిర్వహణ కమిటీలకు నిధులు అందించాలి.బంజారా సాదు--సంతులకు, భావోజిలకు 15 వేల గౌరవ వేతనం అందించాలి. ప్రతీ బంజారా ఆడపడుచుకి లంబాడీల అద్దాల వేశధారణ అందించాలి.మంచిర్యాల జిల్లాలోలి ఒక ఎకరం భూమిని "భవాని సేవా ఘడ్" ప్రాంఘణం పేరుతో బంజారా జాతికి అంకితం చేసి, సేవాలాల్, భవాని మందిరాలు, బంజారా భవన్ నిర్మాణానికి 10 కోట్లు కేటాయంచాలన్నారు. ప్రతి తండాలో ఇలా వారం ముందస్తూ నుండి జయంతి ఉత్సవాలను ప్రాంబించి, బంజారా జాతి భక్తి బావాన్ని, పవిత్రతనూ చాటుతు సమాజంలో ప్రారంభఉత్సవాలు ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతకు ప్రతీకగా ఆదర్శంగా నిలవాలన్నారు.సేవాలాల్ మహరాజ్ బోధించిన సత్యం, అహింస,శాంతి, మద్యం, మాంసం, పోగకి దూరంగా ఉండటం, మానవసేవ, సమానత్వం, శాంతి, ప్రేమ, మహిళల పట్ల గౌరవం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు.లంబాడీల ఐక్యవేదిక ఇంచార్జీలి గట్టు నాయక్ ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచి భుక్య బుజ్జి మొహన్, భావోజిలు వాల్య, చందు, కారోబారి రవి నాయక్, సింగరేణి అధికారులు అజ్మీర గణేష్, ధరావత్ రాజేష్ నాయక్, తులసిరాం, భుక్య రవిందర్, నరెందర్,తిరుపతి నాయక్, రవి, సంద్ర భూమయ్య, బాపురావ్, నాయక్ తండాల పేద్ధలు, యువత పెద్దేత్తున పాల్గోన్నారు.

# ముదిరాజులను బిసి.డి నుండి ఏ లోకి మార్చేందుకు కృషి.

- చంద్రసాగర్ లో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం
- అచ్చంపేట లో 30 వేల లీటర్ల మిల్క్ చిల్లింగ్ సెంటర్ యూనిట్ కు మంజూరు అచ్చంపేట లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- రాజకీయాల్లో ఎన్నో ఒడి దుడుకులు ఎదుర్కొన్నా
- తాటాకు చప్పుళ్లకు భయపడను



**మన మహతి న్యూస్ ప్రతినిధి.**
చంద్రసాగర్ లో ఆధునాతన టెక్నాలజీ తో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని మంజూరు చేశారు రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ముదిరాజులు సాంప్రదాయబద్ధంగా చేపలు పట్టే వలతో ఘనంగా స్వాగతం పలికారు. పట్టణంలో 3 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణం అమృత్ 2.0 లో భాగంగా 1 కోటి 78 లక్షలతో శనగకుంట చెరువు పునరుద్దరణ,1 కోటి 43 లక్షల తో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవం చేశారు. అదేవిధంగా కోటి రూపాయలతో మల్టీ పర్పస్ భవనానికి శంకుస్థాపన, 3 కోట్ల తో వై.ఎస్. ఆర్ పార్క్ అభివృద్ధి, 8 కోట్ల తో రాజీవ్ - ఎన్టీఆర్ మినీ స్టేడియం పనులకు శంకుస్థాపన చేశారు. అచ్చంపేట కు 30 వేల లీటర్ల మిల్క్ చిల్లింగ్ సెంటర్ ను మంజూరు చేశారు మంత్రి వాకిటి శ్రీహరి.ఈ సందర్భంగా ముదిరాజులు ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.రాహుల్ గాంధీ ఆలోచనలకను గుణంగా కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్ లు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందన్నారు. ఇంత వరకు బీసీ లు ఎంతమంది ఉన్నారనేది ఆఫీషల్ డేటా లేదని, ప్రజా ప్రభుత్వం వచ్చాక కులగనన చేసి లెక్క తేల్చామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముదిరాజులకు మొదటి సారి కార్పొరేషన్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.ముదిరాజుల కుటుంబానికి చెందిన వ్యక్తి కి మొదటి సారి మత్స్య శాఖ కేటాయించడం జరిగిందన్నారు. తెలంగాణ లో గోదావరి, కృష్ణా రెండు నదుల మధ్యలో 26 వేల చెరువులు కలిగి ఉన్నాయని, అయినా కూడా మనం చేప పిల్లలను బయటి నుండి కొనుగోలు చేస్తున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.123 కోట్ల తో రాష్ట్రంలో ని అన్నీ చెరువులు, రిజర్వాయర్లలో పెద్ద సైజు చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. 50 కోట్ల రూపాయలతో అదునాతన టెక్నాలజీ తో చంద్ర సాగర్ లో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. ముదిరాజుల పిల్లల భవిష్యత్తు కోసం బీసీ డి నుండి ఏ లోకి మార్చేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలియజేశారు.102 సార్లు అసెంబ్లీ లో మన వెనకబడ జాతుల కోసం మాట్లాడినట్లు ఆయన గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల పిల్లలు మంచిగా చదివి ప్రపంచం నాలుమూలల ఎదగాలని మంత్రి ఆకాక్షించారు. తాను రాజకీయాలల్లో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానని, తాటాకు చప్పుళ్లకు భయపడనని తేల్చి చెప్పారు.పండగ సాయన్న వారసులం అయిన మనం ధైర్యంగా బ్రతకాలన్నారు.ఒకరి మీద ఆధార పడి బతికితే బానిసల్లగా బ్రతుకుతామని.మన కాళ్ళ మీద నిలబడి మనం బతికితే రాజుల్లాగా ఉంటామన్నారు.ఎవ్వరికి ఏమి ఆపద వచ్చినా మీ బిడ్డ అండగా ఉంటాడని తెలిపారు మంత్రి వాకిటి శ్రీహరి.ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణా, అచ్చంపేట మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4-లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని ఎన్టీఆర్ జిల్లాలో పలు నియోజవర్గ-మండలాల్లో

**వైయస్సార్ ట్రేడ్ యూనియన్ - సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల బందులో భాగంగా భారీ నిరసన ర్యాలీ లు నిర్వహించారు!**





**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.13**
కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4, లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని!రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని!
సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని!భారత బందుకు 10. కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఎన్టీఆర్ జిల్లాలో తిరువూరు నియోజవర్గంలో,తిరువూరు, విస్సన్నపేట,గంపల గూడెం మండలంలో అదేవిధంగా మైలవరం నియోజకవర్గం లో,మైలవరం,ఇబ్రహీంపట్నం,మండలాల్లో వైయస్సార్ సిపి ట్రేడ్ యూనియన్,సిఐటియు అనుబంధం కార్మిక సంఘాల బందులో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వంపై నినాదాలు చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘంల జిల్లా కార్యదర్శి లు మాట్లాడుతూ కార్మికులు ఉపాధి లేక రోడ్డు ఎక్కుతున్నారంటే పెట్టుబడుదారులకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వం
మీరు ఈ దేశంలో శ్రమించండి ఫలితం ఆశించవద్దు అనే విదంగా కేంద్రం వ్యవహరిస్తోంది
వేల కోట్ల రూపాయలు బడా బాబులకు రుణమాఫీ చేస్తూ కార్మిక సంఘాలకు నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం పనిచేసేది బడా బాబుల కోసమేనా? పేద బడుగు బలహీన వర్గాలకు సంఘాలకు మీరు పని చేయరా?నాలుగు ప్రమాదమైన లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని అదేవిధంగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగ బద్ధమైన 29.కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు ఆశా వర్కర్ యూనియన్ మండలా లనాయకులు మాట్లాడుతూ కార్మిక సంఘాల ద్వారా బయటకు వచ్చి తమ సమస్యల గురించి పోరాడే విధంగా కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలలో వైయస్సార్సీపి ట్రేడ్ యూనియన్,కెవిపిఐ జిల్లా లనాయకులు,కౌలు రైతు నాయకులు,సిఐటియు మండల కన్వీనర్ లు పాల్గొన్నారు.

# తొలగించండి

- కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన గోర్ సేన నాయకులు



**వరంగల్ జిల్లా :** సేవా లాల్ మహారాజ్ విగ్రహం చోరీచేసిన బజ్జు తండ కు చెందిన గ్రామ సర్పంచ్ జాటోతు రవి ని సర్పంచ్ పదవి నుండి తొలగించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదకు గోర్ సేన నాయకులు వినతిపత్రం అందించారు. గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో.. కలెక్టర్ సత్య శారద ను మర్యాదపూర్వకంగా కలిసి. రంగసాయిపేటలోని సేవలాల్ మందిరంలో సేవలాల్ మహారాజ్ విగ్రహాన్ని చోరిచేసిన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం పంచాయతీ కి చెందిన సర్పంచ్ ను వెంటనే పదవి బాధ్యతల నుండి సస్పెండ్ చేయాలని, ప్రథమ పౌరుడు హో దాలో ఉంటూ.. చోరికి పాల్పడడం హాస్యస్పదంగా ఉందన్నారు. కలెక్టర్ సానుకులంగా స్పంది ంచి.. సర్పంచ్ పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు గత ఏడేండ్లుగా సేవాలాల్ మహారాజ్. దేవాలయంలో బంజారా భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించే వారని.. ఓ దొంగలాగా వచ్చే విగ్రహాన్ని దోచుకెళ్లడం.. తో బంజారాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని, దేవుడిపై తన అవిశ్వాసాన్ని... నిరూపించే అన్యమతానకి.. అమ్ముడుపోయే విధంగా.. ప్రవర్తించాడన్నారు. బెస్తం చెరువులో 101 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందని.. సేవలాల్ మహారాజ్ సైతం అక

## హనుమకొండ జిల్లా పర్యవేక్షణ లో ఐనవోలు మండలం చింతకుంట ప్రాధమిక పాఠశాల ను పర్యవేక్షణ బృందం నోడల్ ఆఫీసర్ ఎల్ నరేంద్రనాయక్, సభ్యులు బి శివప్రసాద్



**హనుమకొండ జిల్లా :** పర్యవేక్షణ కార్యక్రమం అనవోలు మండలం చింతకుంట ప్రాథమిక పాఠశాల ను జిల్లా నోడల్ ఆఫీసర్ ఉందాం పర్యవేక్షణ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ నరేందర్ నాయక్ బి శివ ప్రసాద్ మరియు ప్రధానోపాధ్యాయులు సునీల్ ప్రతాప్ సమావేశమై పాఠశాల లో జరుగుతున్న విద్య, విద్యేతర అంశాలను సమీక్షించడం జరిగింది పాఠశాల అడ్మిషన్ రిజిస్టర్ లో సర్టిఫికెట్ పేజీ యొక్క ప్రాధాన్యత ను తెలపడం తో పాటుగా వివిధ రకాల రికార్డ్స్ లను పరిశీలించారు. అలాగే తరగతి గది పరిశీలన లోవిద్యార్థుల గుణత్మక ప్రగతికి వారు చేస్తున్న కృషిని కొనియాడారు. పాఠశాల ప్రాంగణం లో ఉన్న కిచెన్ గార్డెన్ ని ప్రత్యేకంగా ప్రశంశించడం జరిగింది. విద్యార్థులసంఖ్య మరి తక్కువగా ఉన్నందువలన ఎన్రోల్మెంట్ పెంపునకై మరింత శ్రద్ధ అవసరం అని అభిప్రాయపడ్డారు. పాఠశాల లో ఉన్న ఖావీ చాలా బాగుందని గుర్తిస్తూనే టీచర్ హ్యాండబుక్, పాఠ్యపుస్తకం,, వర్కబుక్ ల మధ్య సమన్వయ ల ఆవశ్యకత ను గుర్తుచేశారు ఆట స్థలం విశాలంగా ఉండటం విద్యార్థులు శారీరకంగా, మానసికంగా మరింతగా మెరుగు పడేందుకు అవకాశాన్ని కల్పిస్తుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని తగు సూచనలు టీం సభ్యులు పేర్కొన్నారు

# ఆపదలో ఆదుకుంటున్న 108 అంబులెన్స్ లు

- అంబులెన్స్ సేవలు నర్వమండల ప్రజల వినియోగించుకోవాలి సూపర్వైజర్ సునీల్ కుమార్



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**జిల్లా వ్యాప్తంగా 108 మరియు 102 అంబులెన్స్లు అత్యుత్తమంగా సేవలు అందిస్తున్నాయని తెలిపిన- ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ కె రవి కుమార్ నారాయణపేట జిల్లా:12/02/2026 గురువారం నర్వ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాల పనితీరు మరియు మందులను పరిశీలించడం జరిగిందిలి108 అంబులెన్స్ల ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలను అందిస్తున్నామని ప్రమాద బాధితులను ఆపదలో ఉన్న వారిని వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నామని పేర్కొన్నారు102అమ్మఒడిఅంబులెన్సులు గర్భిణీ స్త్రీలను ప్రసవ పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తిరిగి ఇంటికి చేర్చడం జరుగుతుంది ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన తర్వాత తల్లి బిడ్డలను ఇంటిదగ్గర ఉచితంగా దించడం జరుగుతుంది మరియు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాక్సినేషన్ కోసం అమ్మఒడి వాహనాలను ఉపయోగిస్తున్నారని ఆయన పేర్కొన్నారులిఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 108 మరియు 102 అంబులెన్స్ల ద్వారా ప్రజలకు వైద్య సహాయాన్ని అందిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ సునీల్ కుమార్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శివ కుమార్ పైలెట్ : టి. నరేశ్ కుమార్ పాల్గొన్నారు మరియు మండల ప్రజలు 108 సేవలను ఉపయోగించుకోవాలని కోరారు

## కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా.ఎస్పీ



**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట** పట్టణంలోని గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల కౌంటింగ్ కేంద్రాన్ని గురువారం ఎస్పీ డాక్టర్ వినీత్ సందర్శించారు. కౌంటింగ్ హాలు, టేబుళ్లను పరిశీలించారు. కౌంటింగ్ హాలు వద్ద భద్రత సిబ్బందితో మాట్లాడి భద్రతాపరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. కౌంటింగ్ హాలులోకి పాసులు ఉన్నవారిని మాత్రమే అనుమతించాలని, ఇతరులను అనుమతించొద్దని సూచించారు. కౌంటింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు.

**- ఎన్నికల ప్రవర్తన నియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు.**

**- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**

**సంగారెడ్డి,ఫిబ్రవరి 12,మన మహతి న్యూస్:** సంగారెడ్డి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ 13.02.2026 న ఉదయం 8:00 గంటలకు ప్రారంభం కానుందని, కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వివరించారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బి.ఎన్.ఎస్.ఎస్ సెక్షన్ అమలులో ఉంటుందని, అనధికార వ్యక్తులకు ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు. అభ్యర్థులు, వారి ఏజెంట్లు మరియు విధుల్లో ఉన్న సిబ్బంది తప్ప మరెవ్వరూ కౌంటింగ్ కేంద్రాల పరిధిలోకి రాకూడదని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ఎంసిసి ని అతిక్రమించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.




అదనపు భద్రతా చర్యలు:
కౌంటింగ్ హాల్ లోపలికి మొబైలు ఫోన్ల అనుమతి లేదు.
మీడియా అక్రడేషన్ కార్డ్ వున్న వారిని మీడియా పాయింట్ వరకు మాత్రమే అనుమతించాలి. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడు అంచెల భద్రతా వ్యవస్థ అమలు.సీసీ కెమెరాల నిఘా నీడలో కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్స్. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సాయుధ భద్రతా సిబ్బంది నియామకం.కౌంటింగ్ హాల్ వద్ద క్విక్ రియాక్షన్ టీమ్‌లు సిద్ధంగా ఉంటాయి.సోషల్ మీడియా మానిటరింగ్ ద్వారా అపోహాలు, వదంతులను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండి, పూర్తి నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు నిరంతర నిఘా, గస్తీ నిర్వహణ కొనసాగించాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా మొత్తం ప్రక్రియను పర్యవేక్షిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మరియు ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## సాక్షి దినపత్రిక పబ్లికేషన్స్ ద్వారా 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.కృష్ణ మండల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 10 వ తరగతి విద్యార్థులకు సాక్షి దినపత్రిక పబ్లికేషన్స్ ద్వారా స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగినది.కార్యక్రమంలో కేజీబీవీ ప్రధానోపదాయురాలు , మండల ఎంఈఓ తరపున నాగరాజు సర్ సాక్షి విలేకర్ ప్రసాద్ , కృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ ఉపాధ్యాయురాలు పద్మ , మల్లేష్ మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.ఈ యొక్క గొప్ప కార్యక్రమం చేపడుతు విద్యార్థులకు సులువుగా పాఠాలు అర్థమయ్యేందుకు డిజైన్ చేసిన స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేస్తున్న సాక్షి దినపత్రిక సంస్థకు , యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

# తిరువూరు నియోజవర్గ పలు కీలక సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లిన శాసనసభ్యులు

**- అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్**

**- కొలికపూడి కృషికి చంద్రబాబు ప్రశంసలు!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ అమరావతి న్యూస్:ఫిబ్రవరి.13** అసెంబ్లీ సమావేశం అనంతరం తిరువూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఈ సమస్యలలో ముఖ్యమైన సమస్య గా గంపలగూడెం మండలం వినగడప కట్టలేరు వంతెన నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరు అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.అదేవిధంగా,నియోజకవర్గంలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో రోడ్ల దుస్థితి గురించి కూడా ఎమ్మెల్యే వివరంగా తెలియజేశారు. పలు గ్రామాల్లో రహదారులు అధ్వాన్న స్థితిలో ఉండటం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సీఎం దృష్టికి తీసుకువెళ్లి,తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గ అభివృద్ధిపై



శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు చూపుతున్న పట్టుదల,బాధ్యతాయుత వైఖరిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించినట్లు ఈ సందర్భంగా తెలిపారు.ప్రజల సమస్యలపై మీరు చూపుతున్న శ్రద్ధ అభినందనీయం. అభివృద్ధి కార్యక్రమాల్లో మీకు పూర్తి సహకారం



ఉంటుంది అని ప్రోత్సాహకరంగా పేర్కొన్నట్లు తెలిపిన శాసనసభ్యులు వినగడప కట్టలేరు వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులు త్వరలోనే మంజూరు చేస్తామని, అలాగే రోడ్ల సమస్యల పరిష్కారానికి కూడా దశలవారీగా చర్యలు చేపడతామని సీఎం హామీ ఇచ్చినట్లు కొలికపూడి తెలిపారు.

## నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో- అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు

**- చెబుతున్న రెవెన్యూ డివిజనల్ అధికారి కే.మాధురి!**



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.13**గంపలగూడెం మండలం నెమలి గ్రామంలో జరగనున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్ని శాఖల అధికారులతో తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు,విద్యుత్,పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ,భద్రత మరియు వైద్య సదుపాయాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో తమ బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు.

# డ్రగ్స్‌పై దండయాత్రకు తిరువూరు పోలీస్ సిద్ధం -- యువతను కాపాడటమే - మా లక్ష్యం - సబ్ ఇన్స్పెక్టర్ - శాతకర్ణి పిలుపు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.13**
విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించబడుతున్న డ్రగ్స్‌పై దండయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తిరువూరు పట్టణంలో మహిళా ఎం.ఎస్కే సభ్యులతో ఎస్సై శాతకర్ణి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై శాతకర్ణి మాట్లాడుతూ,డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ దండయాత్రలో భాగంగా ఈనెల 15,16,17-తేదీలలో తిరువూరులో ప్రత్యేక కార్యక్రమాలు జరుగనున్నాయని తెలిపారు.ఆ రోజుల్లో పట్టణానికి రానున్న పోలీస్ అధికారులకు ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల



కలిగే దుష్పరిణామాలను ప్రజలకు, ముఖ్యంగా యువకులకు వివరించి సమాజాన్ని నాశనం చేసే మత్తు పదార్థాలపై అప్రమత్తత కల్పించాలని సూచించారు. నేటి యువత భవిష్యత్తు కోసం సమాజం మొత్తం బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని, అందరూ కలిసికట్టుగా ఈ దండయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహిళా ఎంఎస్కే సభ్యులకు సబ్ ఇన్స్పెక్టర్ శాతకర్ణి విజ్ఞప్తి చేశారు.

## మహదేవప్ప మృతితో నాకు ఎలాంటి సంబంధం లేదు : మంత్రి వాకిటి శ్రీహరి



**హైదరాబాద్ :** మక్తల్ మున్సిపల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతిపై రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి స్పందించారు. మహదేవప్ప మృతితో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తనకు నేను ఎప్పుడు ఫోన్ చేయలేదన్నారు. కావాలంటే తన కాల్‌డేటాను చెక్ చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో పూర్తి వివరాలు తెలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. కాగా, పోలింగ్‌కు కొద్ది గంటల ముందే అనూహ్యంగా బీజేపీ వార్డు అభ్యర్థి ఎరుకలి మహదేవప్ప(45) బలవన్మరణానికి పాల్పడటం తీవ్ర కలకలం రేపింది.మంగళవారం నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఈ ఘటన జరిగింది. 'ప్రచారం నుంచి తప్పుకో.. లేకపోతే నీ అంతుచూస్తా'మని మంత్రి వాకిటి శ్రీహరి బెదిరించడం వల్లే మహదేవప్ప ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి బంధువులు ఆరోపించారు. కొద్దిరోజుల నుంచి కాంగ్రెస్ నాయకులు కూ డా ప్రచారం నుంచి తప్పుకోవాలంటూ బెదిరిస్తున్నారని.. తాను గెలిచినా బతకనివ్వరని చెప్పిన కొన్ని గంటల్లోనే ఇలా జరిగిందంటూ మృతుడి భార్య సత్యమ్మ చెబుతూ కన్నీటిపర్యంతమైన విషయం తెలిసిందే.

# ఐఐటీ హైదరాబాద్ -- మిత్సుబిషి ఎలక్ట్రిక్ మధ్య అవగాహన ఒప్పందం



**సంగారెడ్డి, ఫిబ్రవరి 12,మన మహతి న్యూస్:** భారతీయ సాంకేతిక విద్యా సంస్థ హైదరాబాద్ (ఐఐటీ హైదరాబాద్) మరియు జపాన్‌కు చెందిన మిత్సుబిషి ఎలక్ట్రిక్ కార్పొరేషన్ మధ్య వ్యూహాత్మక అవగాహన ఒప్పందం కుదిరింది. మూడు సంవత్సరాలపాటు అమల్లో ఉండే ఈ ఒప్పందం ద్వారా శాస్త్ర, ఇంజనీరింగ్ మరియు ఆధునిక సాంకేతిక రంగాల్లో పరిశ్రమ--అకాడెమియా అనుసంధానం మరింత బలోపేతం కానుంది. ఈ భాగస్వామ్యం కింద కృత్రిమ మేధస్సు, క్వాంటం సాంకేతికతలు, సైబర్ భద్రత, స్మార్ట్ వ్యవస్థలు వంటి రంగాల్లో సంయుక్త పరిశోధనలు చేపట్టనున్నారు. విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, అధ్యాపకులకు పరిశోధన మార్పిడి అవకాశాలు, శిక్షణ శిబిరాలు, సదస్సులు నిర్వహించబడతాయి. దీంతో విద్యార్థులు అంతర్జాతీయ పరిశోధనా వాతావరణాన్ని ప్రత్యక్షంగా అనుభవించే అవకాశం పొందనున్నారు. ఐఐటీ హైదరాబాద్



డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ, ప్రపంచ స్థాయి పరిశ్రమలతో భాగస్వామ్యం చేయడం ద్వారా సంస్థలో జరుగుతున్న పరిశోధనలకు అంతర్జాతీయ విస్తృతి లభిస్తుందని తెలిపారు. "మానవత్వం కోసం సాంకేతిక ఆవిష్కరణలు" అనే లక్ష్యానికి ఈ ఒప్పందం మరో ముందడుగు అని అన్నారు. మిత్సుబిషి ఎలక్ట్రిక్ ప్రతినిధులు కూడా ఈ భాగస్వామ్యం భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన సాంకేతిక పరిష్కారాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ ఒప్పందంతో ఐఐటీ హైదరాబాద్ అంతర్జాతీయ పరిశోధన వేదికలో మరింత కీలక భాగస్వామిగా నిలుస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

# స్పీకర్ ఛాంబర్‌లో కాంగ్రెస్ ఎంపీల వీరంగం

**న్యూఢిల్లీ:** పార్లమెంటులో ఇటీవల విపక్షాల నిరసనల దృష్ట్యా ప్రధాని నరేంద్ర మోదీని సభకు రావొద్దని సూచించినట్టు స్పీకర్ ఓంబిర్లా వెల్లడించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎంపీలు స్పీకర్ ఛాంబర్‌లోకి దూసుకెళ్లి ఆయన నిందించారని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ఒక వీడియో క్లిప్‌ను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన తాజాగా షేర్ చేశారు.'ఇది కాంగ్రెస్ ఎంపీ ఒకరు చట్టవిరుద్ధంగా తీసిన వీడియో. 20 నుంచి 25 మంది కాంగ్రెస్ ఎంపీలు స్పీకర్ ఛాంబర్‌లోకి ప్రవేశించి ఆయనను దుర్భాషలాడారు. ప్రధాని మంత్రి నరేంద్ర మోదీపై కూడా బెదిరింపు వ్యాఖ్యలు చేశారు. మా పార్టీ చర్చలను మాత్రమే ప్రోత్సహిస్తుంది. ఎంపీలు ఇలా బెదరింపులకు పాల్పడటాన్ని ఎన్నడూ ప్రోత్సహించదు' అని రిజిజు ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. వీడియోలో పలువురు కాంగ్రెస్ ఎంపీలు, వీరిలో ఎక్కువ మంది మహిళా ఎంపీలు కనిపిస్తున్నారు. స్పీకర్ తన సీటులో కూర్చుని ఉండగా, ఆయన పక్కన కిరణ్ రిజిజు కూడా ఉన్నారుకాగా, గత వారంలో ఈ



ఘటన చోటుచేసుకుంది. దీనిపై రిజిజు వెంటనే మీడియాతో మాట్లాడుతూ, జరిగిన ఘటనతో స్పీకర్ తీవ్ర మనస్తాపానికి గురయ్యారని చెప్పారు. 'వాళ్లు (కాంగ్రెస్ ఎంపీలు) స్పీకర్ ఛాంబర్‌కు వెళ్లి ఆయనను దూషించారు. సభలో స్పీకర్ రూలింగ్ ఇచ్చినప్పుడు వాళ్లు పాటించలేదు. తాను మాట్లాడేందుకు ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదని రాహుల్ అంటున్నారు. అయితే స్పీకర్ అనుమతి లేకుండా సభలో ఎవరూ మాట్లాడకూడదు' అని అన్నారు. ఛాంబర్‌లో నిరసన తెలుపుతున్న ఎంపీలను ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ ప్రోత్సహించారని కూడా రిజిజు ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను ప్రియాంక గాంధీ తోసిపుచ్చారు. ఎంపీలు కేవలం తమ సమస్యలను చెప్పుకున్నారని, శాంతియుతంగానే ఆందోళన వ్యక్తం చేశారని చెప్పారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో 200 సీట్లలో గెలుస్తాం



**చెన్నై:** అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే 200లకు పైగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఘనవిజయం సాధిస్తుందని బీజేపీ రాష్ట అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ ధీమా వ్యక్తం చేశారు. తిరునల్వేలిలో తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్ల డీఎంకే పాలనలో ప్రజలంతా తీవ్రంగా నష్టపోయారని, ఈ ఎన్నికల్లో పార్టీని చిత్తుగా ఓడించడం ఖాయమన్నారు. డీఎంకే చరిత్రలో వరుసగా అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవని మళ్ళీ అధికారంలోకి వస్తామో రామో అని ముఖ్యమంత్రి స్టాలిన్‌కు భయం పట్టుకుందని,అందుకే అధికారంలో భాగస్వామం గురించి మాట్లాడుతున్నారని, అదే సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తన సోదరసమానుడని చెబుతూనే అధికారంలో భాగస్వామ్యం ససేమిరా కుదరదని మెండివైఖరిని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఏది ఏమైనప్పటికీ ఈ ఎన్నికల్లో అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పా డి పళనిస్వామి (ఈపీఎస్) నేతృత్వంలోని ఎన్డీయే 200లకు పైగా సీట్లలో గెలవటం తథ్యమ ని అన్నారు. కేంద్రం రాష్ట్రానికి ఏమాత్రం నిధులివ్వలేదని చెబుతున్న స్టాలిన్ ఆరోపణలను ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వం మునుపటి యూపీఏ ప్రభుత్వం కంటే 300 రెట్లు అధికంగా అంటే సుమారు రూ.14 లక్షల కోట్ల మేరకు నిధులిచ్చిందని నయినార్ నాగేంద్రన్ అన్నారు.ఖుఅఅ1.యజూస్త్రఎన్నికల నిర్వహణ కమిటీ ఏర్పాటు...బీజేపీ తరఫున తన అధ్యక్షతన ఎన్నికల నిర్వహణ కమిటీ ఏర్పాటు చేసినట్లు నయినార్ నాగేంద్రన్ తెలిపారు. తనతోపాటు ఆ కమిటీకి ఆర్గనైజర్‌గా పార్టీ జాతీయ కమిటీ సభ్యుడు, మాజీ ఎంపీ పొన్ రాధాకృష్ణన్, డిప్యూటీ ఆర్గనైజర్లుగా పార్టీ రాష్ట్ర కమిటీ కోశాధికారి ఎస్ఆర్ శేఖర్, ఉపాధ్యక్షులు ఆర్ఎన్ జయప్రకాష్, ఎం. వెంకటేశన్, రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి మాలా సెల్వకుమార్, రామప్రియన్ ఉన్నారని తెలిపారు.

# 'అధికారంలో వాటా తమిళనాడుకు సూట్ అవ్వదు'- కాంగ్రెస్ డిమాండ్‌పై సీఎం స్టాలిన్ క్లారిటీ

**తమిళనాడు :** తమిళనాడు రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వాటా డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, డీఎంకే పార్టీ అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ మొదటిసారి స్పష్టమైన ప్రకటన చేశారు. తమిళనాడులో అధికార భాగస్వామ్యం అనే వాదనకు చోటు లేదని ఆయన తేల్చిచెప్పారు. ఇది కూటమిని బలహీనపరచే ప్రయత్నమని పేర్కొన్నారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ డీఎంకే-- కాంగ్రెస్ కూటమిలో సీట్ల పంపకం, అధికార భాగస్వామ్యం అంశాలపై చర్చలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఈసారి ఎక్కువ సీట్లు ఇవ్వాలని కోరడంతో పాటు, ఎన్నికల తర్వాత ప్రభుత్వంలో కూడా తమకు వాటా ఇవ్వాలనే ప్రధాన డిమాండ్‌ను ముందుకు తెచ్చింది. అయితే ఇప్పటివరకు డీఎంకే నుంచి అధికారిక స్పందన లేకపోవడంతో కూటమి భవిష్యత్తుపై అనుమానాలు వ్యక్తమయ్యాయి.అది కాంగ్రెస్‌కు బాగా తెలుసు: స్టాలిన్ ఈ నేపథ్యంలో చెన్నైలో ఓ ఆంగ్ల పత్రిక నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం స్టాలిన్ ఈ అంశంపై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ షేర్ ఇన్ పవర్ నినాదంపై మోడరేటర్ అడిగిన ప్రశ్నకు ఆయన స్పష్టంగా స్పందించారు. "అధికారంలో వాటా అనే వాదన తమిళనాడుకు సరిపోదు. ఇది డీఎంకేకి కూడా తెలుసు, కాంగ్రెస్‌కూ తెలుసు. మధ్యలో ఉన్న కొందరు కూటమిని చీల్చేందుకు చేస్తున్న కుట్రే ఈ ప్రచారం" అని స్టాలిన్



పేర్కొన్నారు.అవగాహనతోనే ముందుకు!తమిళనాడు రాజకీయాల స్వభావాన్ని గుర్తుచేస్తూ, "మా రాష్ట్రం ఎప్పటినుంచో స్వయంప్రతిపత్తి, కేంద్రంలో సమాఖ్య వ్యవస్థ అనే సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తోంది. ఇక్కడ అధికార భాగస్వామ్యం అనే భావనకు స్థానం లేదు. కూటమిలోని మిత్రపక్షాలన్నీ దీన్ని అంగీకరించాయి" అని ఆయన స్పష్టం చేశారు. కూటమిలో అంతర్గత విభేదాలు ఉన్నాయనే ప్రచారాన్ని ఖండిస్తూ, "డీఎంకే కూటమిలో ఎలాంటి సమస్యలు లేవు. అవగాహనతోనే ముందుకు సాగుతున్నాం. కాంగ్రెస్‌తో కలిసి కూటమిగా ఎన్నికలను ఎదుర్కొంటాం" అని సీఎం చెప్పారు.బడ్జెట్‌లో సున్నా- బీజేపీకి ఎన్నికల్లో సున్నాఅదే సమయంలో కేంద్ర ప్రభుత్వంపై కూడా స్టాలిన్ తీవ్ర విమర్శలు చేశారు. తాజా కేంద్ర బడ్జెట్‌లో తమిళనాడుకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. "తమిళనాడుకు కేంద్ర బడ్జెట్‌లో సున్నా ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో అదే సున్నాను జాతీయ ప్రజాస్వామ్య కూటమికి ప్రజలు ఇస్తారు" అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర హక్కులను దెబ్బతీసే విధంగా కేంద్రం వ్యవహరిస్తోందని, గవర్నర్ వ్యవస్థను రాజకీయంగా ఉపయోగించుకుంటోందని ఆయన ఆరోపించారు.అవినీతి మచ్చలున్న వారిని కలుపుకుంటున్న బీజేపీ!"తమిళనాడును రాజకీయంగా బలహీనపరచడానికి కేంద్ర ప్రభుత్వం గవర్నర్‌ను ఉపయోగిస్తోంది. బీజేపీ అవినీతి మచ్చలున్న వారిని కలుపుకుని డబుల్ ఇంజిన్ పేరిట ప్రచారం చేస్తోంది" అని విమర్శించారు. బీజేపీ రాజకీయాలపై తీవ్రంగా స్పందిస్తూ, "వారు ద్వేషాన్ని పెంచాలని చూస్తున్నారు. ప్రజల్లో విభేదాలు సృష్టించి లాభపడాలని చూస్తున్నారు. ప్రజాస్వామ్య విలువలను నాశనం చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు" అని స్టాలిన్ అన్నారు.ఉదాహరణగా అసోంను ప్రస్తావిస్తూ, "అసోంలో ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. అక్కడ బీజేపీ విడుదల చేసిన ఓ వీడియోలో ముఖ్యమంత్రి తుపాకీతో ఒక ప్రత్యేక వర్గాన్ని లక్ష్యంగా చేసుకున్న దృశ్యాలు చూపించారు. అలాంటి దృశ్యాలు చేయడానికి వాళ్లకు ధైర్యం ఎక్కడి నుంచి వస్తోంది? ప్రజాస్వామ్య భారతదేశంలో ఇవన్నీ జరుగుతాయని ఎవరైనా ఊహించారా?" అని ప్రశ్నించారు.

# నెల్లూరులో రాకెట్ పరిశోధన కేంద్రం ప్రభుత్వంతో కీలక ఒప్పందం



**నెల్లూరు, ఫిబ్రవరి 12:** జిల్లాలోని దుత్తలూరు మండలంలో రాకెట్ పరిశోధన కేంద్రం (స్పేస్) ఏర్పాటు చేయడానికి ప్రీమియం ఎక్స్‌ప్లోజివ్స్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ సంస్థ రూ.1000 కోట్ల పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కీలక ఒప్పందం చేసుకుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాకెట్, స్పేస్ సంబంధిత కార్యకలాపాలకు సంబంధించిన అభివృద్ధి జరగనుంది. గతంలో కేంద్రం స్థాపనకు రాచవారిపల్లి, బ్రహ్మేశ్వరం రెవెన్యూ పరిధిలోని భూములను నెల్లూరు కలెక్టర్ హిమాన్సు శుక్లా పరిశీలించారు.ఈ రాకెట్ పరిశోధన కేంద్రం స్థాపనతో ఆ ప్రాంతంలో వాణిజ్య కార్యకలాపాలు గణనీయంగా పెరగనున్నాయి. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా లభించే అవకాశం ఉంది. అభివృద్ధి దిశగా ఉదయగిరి నియోజకవర్గం వేగంగా అడుగులు వేస్తోంది. పరిశ్రమల స్థాపన ద్వారా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఊతం లభించనుంది.

# 'మేం ఎవరినీ దూషించలేదు'- ఎంపీలను రెచ్చగొట్టారనే ఆరోపణలను తిరస్కరించిన ప్రియాంక

**న్యూఢిల్లీ:** లోక్‌సభ స్పీకర్ ఛాంబర్‌లో జరిగిన ఘటనపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చేసిన ఆరోపణలను కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ఖండించారు. తాను ఎవరినీ రెచ్చగొట్టలేదని, అలాగే దూషించలేదని స్పష్టం చేశారు. గురువారం పార్లమెంట్ ఆవరణంలో మాట్లాడుతూ ఈ మేరకు తెలిపారు.'మేం ఎవరినీ దూషించలేదు. ఒకరిద్దరు ఎంపీలు ఆవేశంలో ఉన్నారు. వారు తమ భావాలను వ్యక్తం చేశారు. నేను వారిని రెచ్చగొట్టానని రిజిజు అన్నారు. ఇది అబద్ధం. నేను నిశ్శబ్దంగా కూర్చున్నా. చివరల్లో మాత్రమే శాంతి యుతంగా కొన్ని విషయాలు చెప్పా' అని ప్రియాంక గాంధీ అన్నారు.భారత్-- యూఎస్ ఒప్పందంపై విమర్శభారత్?- అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రియాంక గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ట్రేడ్ డీల వల్ల రైతులకు భారీ నష్టాన్ని కలిగిందని తెలిపారు. అందుకే గురువారం దేశవ్యాప్తంగా కార్మిక, రైతుల సంఘాలు సమ్మె చేస్తున్నారని చెప్పారు. ఆ సమ్మెకు తాము పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు.ఆ చర్యలు రాహుల్?ను భయపెట్టలేవు : ప్రియాంకకాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై తీసుకుంటున్న చర్యలపై గురించి ప్రియాంక గాంధీ మాట్లాడారు. రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్‌లు, కేసులు నమోదు




చేస్తారని ఆరోపించారు. వారు ఏదైనా చేస్తారని, కానీ ఇవేవీ రాహుల్ గాంధీని భయపెట్టవని తెలిపారు.కాంగ్రెస్ ఎంపీల వీడియోను షేర్ చేసిన రిజిజుమరోవైపు లోక్?సభ స్పీకర్? ఛాంబర్‌లోకి కాంగ్రెస్ ఎంపీ వెళ్లిన వీడియోను కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ఎక్‌లో షేర్ చేశారు. స్పీకర్? చాంబర్‌లోకి 20-25 మంది కాంగ్రెస్ ఎంపీలు ప్రవేశించి ఆయనను దూషించారని ఆరోపించారు. ఇది ఒక కాంగ్రెస్ ఎంపీ తీసిన వీడియో అని చెప్పారు. తమ పార్టీ చర్చలను నమ్ముతుందని భౌతికంగా బెదిరించడాన్ని అక్కడే ఉండి ఎంపీలను రెచ్చగొట్టారని ఆరోపించారు. తాను కూడా అక్కడే ఉన్నానని, స్పీకర్ చాలా దయగల వ్యక్తి అని, లేకపోతే కఠిన చర్యలు తీసుకునేవారని చెప్పారు. తమ ఎంపీలు ఎవరితోనైనా వాదనకు దిగితే తమ నాయకుడు వారిని ఆపేవారని అన్నారు. కానీ కాంగ్రెస్ నాయకులు ఎంపీలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఎంపీలు స్పీకర్ నియమాలను కూడా పాటించలేదని పేర్కొన్నారు.రాహుల్‌పై ప్రివిలేజ్ నోటీసుఅలాగే రాహుల్ గాంధీపై ప్రివిలేజ్ నోటీస్ ఇవ్వనున్నట్లు కిరణ్ రిజిజు తెలిపారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై తప్పుడు, నిరాధారమైన ఆరోపణలు చేశారని విమర్శించారు. అలాగే సభను తప్పుదారి పట్టించినందుకు ఈ ప్రివిలేజ్ నోటీసు ఇస్తామని తెలిపారు. ఒక ఎంపీపై తీవ్రమైన ఆరోపణలు చేయాలని అనుకున్నప్పుడు ముందస్తు నోటీసు ఇవ్వాలని, కానీ రాహుల్ గాంధీ అలా చేయలేదని అన్నారు. 'బడ్జెట్‌పై చర్చకు విపక్షనేత రాహుల్ ఎటువంటి ఉపయోగకరమైన సహ కారం అందించలేదు. ఆయన కేవలం విచిత్రమైన ఆరోపణలు మాత్రమే చేశారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌పై సమాధానం ఇస్తారని రాహుల్‌కు నేను చెప్పాను. ఆ సమయంలో సభలో ఉండాలని ఆయన్ను కోరాను. తన ప్రసంగం అయిన వెంటనే రాహుల్ సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఒక సభ్యుడు ప్రసంగం చేసిన వెంటనే సభ నుంచి బయటకు వెళ్లకూడదనే నియమం ఉంది' అని కిరణ్ రిజిజు అన్నారు.

# 114 రఫేల్ యుద్ధ విమానాలు, 6 పీ8ఐ విమానాలకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్



**న్యూఢిల్లీ:** ఫ్రాన్స్ నుంచి 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించిన కీలకమైన డిఫెన్స్ డీల్‌కు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రూ.3.25 లక్షల కోట్ల విలువైన డీల్ ఇది. ఈ డీల్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని ఢిఫెన్స్ కౌన్సిల్ ఆమోదం తెలిపినట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. భారత నావికా దళం కోసం 6 పీ8ఐ విమానాలను కొనుగోలు చేసే డీల్‌ను కూడా ఆమోదించినట్టు తెలిపాయి. రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు డీల్‌తో భారత వాయిసేన పోరాట సామర్థ్యం మరింత పెరుగుతుంది.ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఈ నెల ద్వితీయార్థంలో భారత్ పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగానే డిఫెన్స్ డీల్‌పై సంతకాలు జరిగే అవకాశాలున్నాయి. డీల్ ప్రకారం 18 రఫేల్ జట్లను 'ఫ్లై-అవే కండిషన్'లో నేరుగా తీసుకువస్తారు. తక్కిన 96 విమానాలు ఇండియాలో అసెంబుల్ చేస్తారు. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా స్థానికంగా తయారీ, అసెంబెల్ కోసం రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్, భారత్‌తోని ప్రైవేటు రంగ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంటారు. భారత వాయిసేన వద్ద ప్రస్తుతం 36 రఫేల్ యుద్ధవిమానాలు ఉన్నాయి.

# దేశవ్యాప్తంగా రైతు, కార్మిక సంఘాలు సమ్మె

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక చట్టాలు, భారత్?- అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ గురువారం దేశవ్యాప్తంగా రైతు, కార్మిక సంఘాలు సమ్మెను చేపట్టాయి. విద్యుత్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, రవాణా, ఆరోగ్యం, విద్య, గ్యాస్, నీటి సరఫరా, మైనింగ్, గ్యాస్ పైప్ లైన్ వంటి రంగాలకు చెందిన కార్మిక సంఘాలు సమ్మెలో పాల్గొనగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఇప్పుడైనా మోదీ వింటారా?భవిష్యత్తుకు సంబంధించిన నిర్ణయాలు తీసుకునే టప్పుడు వారి గొంతును ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని లోక్?సభ ప్రతిపక్ష రాహుల్? గాంధీ ఆరోపించారు. ఇప్పుడైనా ప్రధాని నరేంద్ర మోదీ వింటారా? అని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'ఈ రోజు దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు, రైతులు తమ హక్కుల కోసం వీధుల్లోకి వచ్చి గొంతు విప్పి నిరసన తెలుపుతున్నారు. నాలుగు లేబర్ కోడ్స్ తమ హక్కులను బలహీనపరుస్తాయని కార్మికులు భయపడుతున్నారు. వాణిజ్య




ఒప్పందాలు తమ జీవనోపాధిని దెబ్బతీస్తాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచడం లేదా రద్దు చేయడం గ్రామాల చివరి ఆధారాన్ని లాక్కోవడమే. వారి భవిష్యత్తుపై నిర్ణయాలు తీసుకున్నప్పుడు వారి గొంతను పూర్తిగా విస్మరించారు. ప్రధాని మోదీ ఇప్పుడైనా వింటారా? లేక అలానే ఉంటారా? నేను కార్మికులు, రైతుల సమస్యలతో, వారి పోరాటంతో గట్టిగా నిలబడి ఉన్నా' అని రాహుల్ గాంధీ పోస్ట్?లో రాసుకొచ్చారు. దేశవ్యాప్తంగా సమ్మె కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక చట్టాలు, భారత్?- అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూగా రైతు, కార్మిక సంఘాలు సమ్మెను చేపట్టాయి. ఈ సమ్మెలో పది కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. దీనికి సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్?కేఎం) పూర్తి మద్దతు ప్రకటించింది. దేశవ్యాప్తంగా బ్యాంకులు మూతపడ్డాయి. సమ్మెలో సుమారు 30 కోట్లమంది కార్మికులు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. బ్యాంక్ యూనియన్లలో ఏఐబీఈఏ, ఏఐబీఓఏ, బీఈఎఫ్ఐలు సమ్మెలో పాల్గొంటుండగా మిగిలినవి మద్దతు తెలిపాయి. ప్రైవేటైజేషన్, విద్యుత్ సవరణ బిల్-2025, జాతీయ విద్యుత్ పాలసీ-2026ను వ్యతిరేకిస్తూ 27 లక్షల మంది విద్యుత్ ఉద్యోగులు సమ్మెకు దిగారు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ, అవుట్ సోర్సింగ్ నిలిపివేత, రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.సమ్మెకు ప్రధాన కారణాలుభారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంతో పాటు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతు, కార్మిక సంఘాలు సమ్మె చేస్తున్నాయి. వేటీకరణను ఆపాలని, కార్పొరేట్ అనుకూల సంస్కరణలను తీసుకురావొచ్చని నిరసన వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రయాన్-4.. ల్యాండింగ్‌కు ఎంఎం 4నే ఇస్రో ఎందుకు ఎంచుకుంది?

**ఢిల్లీ :** జాబిల్లిపై పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ( ఇస్రో ) మరో మిషన్‌కు శ్రీకారం చుట్టింది. చంద్రయాన్-4 కోసం ఇస్రో కార్యాచరణ ప్రారంభించింది. చందమామ దక్షిణ ధ్రువంపై వ్యోమనౌక ల్యాండింగ్ ప్రాంతాన్ని ఇటీవల ఖరారు చేసిన సంగతి తెలిసిందే. అక్కడ నుంచి మట్టి నమూనాలను భూమికి తీసుకురావడమే లక్ష్యంగా ఇస్రో ఈ మిషన్‌ను చేపడుతుండగా.. కేంద్రం కూడా దీనికి ఆమోదం తెలిపింది. చంద్రుడిపైకి ఇస్రో ఇప్పటి వరకూ చేపట్టిన అన్ని మిషన్ల కంటే చంద్రయాన్-4 అత్యంత సంక్లిష్టమైంది. సెప్టెంబరు 2023లో చంద్రయాన్-3ను జాబిల్లి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా దింపిన తర్వాత చంద్రుడిపై ప్రయోగాలకు చేపట్టబోతున్న తొలి మిషన్ ఇదే. చంద్రయాన్-3 సక్సెస్‌తో అమెరికా, చైనా, రష్యాల తర్వాత ఈ ఘనత సాధించిన దేశంగా, దక్షిణ ధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ నిలిచింది.2028 నాటికి చంద్రయాన్-4ను ప్రయోగించాలని లక్ష్యంగా పెట్టుకున్న ఇస్రో.. చంద్రుడిపై ఉన్న మాన్స్ మౌటన్ (ఎంఎం) వద్ద ఎంఎం-1, 3, 4, 5 అనే నాలుగు ప్రాంతాలను ల్యాండింగ్ కోసం పరిశీలించింది. వీటిలో ఎంఎం-4ను ఎంపిక చేసినట్టు ఇస్రో వెల్లడించింది. జాబిల్లి కక్ష్యలో తిరుగుతున్న చంద్రయాన్-2 ఆర్బిటర్ హై రిజల్యూషన్ కెమెరా అందించిన ఫోటోలు, సైంటిఫిక్ డేటా ఆధారంగా ఈ ప్రదేశాన్ని ఎంపిక చేసినట్లు వివరించారు.

# ఢిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడులో జైషే మహ్మద్ హస్తం

**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ లోని ఎర్రకోట వద్ద గత ఏడాది జరిగిన బాంబు పేలుడు ఘటనపై ఐక్యరాజ్య సమితి కీలక నివేదిక ఇచ్చింది. ఈ పేలుడుతో పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహ్మద్ ) ఉగ్రవాద సంస్థకు సంబంధం ఉన్నదని పేర్కొన్నది. ఆర్థిక ఆంక్షలు, అంతర్జాతీయ ఒత్తిడి ఉన్నప్పటికీ జైషే మహ్మద్ తదితర ఉగ్ర ముఠాలు దక్షిణాసియాలో క్రియాశీలంగా నేర కార్యకలాపాలు సాగిస్తున్నాయని తెలిపింది.ఐక్యరాజ్యసమితి భద్రతామండలికి సమర్పించిన నివేదికలో ఈ విషయాలను ప్రస్తావించింది. 'ఆంక్షలు ఉన్నప్పటికీ జైషే ముఠా పలు ఉగ్రదాడులకు పాల్పడినట్లు తెలుస్తున్నది. 2025 నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన ఆత్మాహుతి దాడి అందులో ఒకటని ఒక సభ్యదేశం ఆరోపించింది. అంతర్జాతీయ నిఘా నుంచి తప్పించుకునేందుకు జైషే కొత్త పన్నాగాలు పన్నుతోంది. గత ఏడాది జమాత్ ఉల్ మునినత్ పేరుతో మహిళా వింగ్‌ను ఏర్పాటు చేసుకుంది. ఇది చాలా ఆందోళనకర పరిణామం' అని ఐక్యరాజ్యసమితి తన నివేదికలో పేర్కొన్నది.జమ్ముకశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి ఘటనను కూడా యూఎన్‌వో తన నివేదికలో ప్రస్తావించింది. ఆ దాడికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులు హతమైనట్లు తెలిపింది. కాగా జైషే, లష్కరే తాయిబా వంటి ఉగ్ర ముఠాలు ఉనికిలో లేవని గత కొంతకాలంగా పాకిస్థాన్ పదేపదే వాదిస్తూ వస్తున్నది. ఈ క్రమంలో తాజాగా ఐక్యరాజ్యసమితి ఇచ్చిన నివేదిక ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నివేదికతో దాయాది పాకిస్థాన్ వక్రబుద్ధి బయటపడింది.కాగా ఎర్రకోట వద్ద పేలుడు ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. చేసుకున్నారు. భారత్ అంతటా ఆత్మాహుతి దాడులకు ఈ ముఠా కుట్రలు పన్నినట్లు ఆ వీడియోలో ఉంది. దానిపై దర్యాప్తు కొనసాగుతున్నది.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com